ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- పలు చోట్ల రక్తదానం, పండ్లు పంపిణీ
- కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు
- కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్లు, శ్రేణులు

ఓల్డ్ అల్వాల్‌లో ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు పండ్లను అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి


కాప్రాలోని రాధికా చౌరస్తాలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు

పీర్జాదిగూడలో కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, నాయకులు

మల్లాపూర్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే,కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

నాచారంలో కేక్ కట్ చేసి సంబురాలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బోడుప్పల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో...

మేడ్చల్: రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామంతాపూర్ కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు.

సంస్కృతి టౌన్‌షిప్‌లో మొక్క నాటుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరిప్రసాద్‌రావు,సభ్యులు

మల్కాజిగిరి, జూలై 24: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని మల్కాజిగిరి సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మల్కాజిగిరి చౌరస్తాలో కేక్‌కట్ చేసి పటాకు కాల్చి సంబురాలు నిర్వహించారు.ఓల్డ్ అల్వాల్‌లోని ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు పండ్లను కార్పొరేటర్ అందజేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, పరశురాంరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాముయాదవ్, చిన్నయాదవ్, ఉపేందర్, సతీష్, బాబుపాటిల్, నర్సింగ్, నరసింగరావు, శ్రీనివాస్‌గౌడ్, సిద్ధిరాములు,చంద్రమౌళి, భాగ్యనంద్, సత్తయ్య, ఇబ్రహిమ్, నవాబ్, సూరి, బాలకృష్ణ, విజయకుమారి, కవిత, వైశాలి, ఉమారెడ్డి, రజిని, కృష్ణ, బైరు అనిల్, కిట్టు, చోటు, సతీష్, నవీన్, వేణు, శ్రీధర్, రాంబాబు, లక్ష్మణ్, సుఖేష్, మల్లేష్ గౌడ్,యాదగిరి గౌడ్,ప్రేమ్‌కుమార్, శరణ్‌గిరి, ప్రవీణ్, సాజిద్, వీరమణి పాల్గొన్నారు.

- **రామంతాపూర్:**మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పుట్టిన రోజు సందర్భంగా నాచారం వైజయంతి టాకీస్ వద్ద కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్రధాన రోడ్డులో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలోసంపత్‌రావు,శంకరన్న, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌రావు, శంకర్, చాంద్‌పాష,నర్సింహ, దయాకర్‌రెడ్డి, రమేశ్,మనీశ్, శ్రీనివాస్,రాయపాటి శ్రీనివాస్‌రెడ్డి,మహేందర్, సాగర్,సమీర్,శ్రీనివాస్, సంధ్యారాణి, లక్ష్మీబాయ్,రామచాంద్రాచారి,మోహన్,శ్రీను, టోని, ఫయా జ్,మల్లికార్జున్,వెంకటరమణ,రవి,ఆపిల్,శ్రీనివాస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.
- **కాప్రా/మల్లాపూర్:**కాప్రాసర్కిల్ పరిధిలోని కాప్రా, ఏఎస్‌రావునగర్, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్ డివిజన్లలో కేటీఆర్ జన్మదినవేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ రాధికా చౌరస్తాలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ రెడ్డి, బాలరాజు, నీలంరెడ్డి పాల్గొన్నారు.
- కాప్రా డివిజన్ తహసీల్ ఆఫీస్‌చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేశారు. హెచ్‌బీకాలనీ ఫేజ్ 3 మైదానంలోకార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.
- మల్లాపూర్ డివిజన్ కౌండిన్య భవనంలో కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని 10వ సారి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. రక్తదానం చేసినవారికి హెల్మెట్‌లను పంపిణీ చేశారు.
- **పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయ ఆవరణలో కార్పొరేటర్లు, పార్టీ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి,మహేశ్, పార్టీ ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
- **బోడుప్పల్:** రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ జేసి సంబరాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మీ గౌడ్, లతరాంచంద్రారెడ్డి, నాయకులు విశ్వనాథ్, రవిగౌడ్, నగేష్, రాజిరెడ్డి, శ్రీధర్, శత్రజ్ఞ పాల్గొన్నారు.
- **ఘటకేసర్:**మాజీ మంత్రి కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు 12వ వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో సభ్యులు,కాలనీ వాసులు కాలనీ పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు.
- **మేడ్చల్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామరావు జన్మదిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు పాల్గొని, రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, బలగం రవి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తాలో కేక్‌కట్ చేస్తున్న జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు

విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు

నాగారంలో రీడింగ్ రూమ్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహ్మద్ రియాజ్

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 24 : విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహ్మద్ రియాజ్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పఠనా మందిరాన్ని బుధవారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సంస్థ చైర్మన్, గ్రంథాలయ డైరెక్టర్ ఏవీఎన్ రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. మున్సిపాలిటీ నుంచి రీడింగ్ రూం ఏర్పాటుకు సహకరించడం హర్షణీయమని చైర్మన్ చంద్రారెడ్డిని అన్నారు. మున్సిపాలిటీ నుంచి రూ. 72 లక్షలు గ్రంథాలయ సంస్థకు చెల్లించిన మున్సిపల్ చైర్మన్‌ను రియాజ్ అభినందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కమిషనర్ రాజేందర్‌కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సురేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, హరిబాబు, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కో-అప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, షఫీ,నాయకులు ఆంజనేయులగౌడ్(అంజన్న), సుధాకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గ్రంథపాలకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఆశవర్కర్ల ప్రతినిధులు

రామంతాపూర్,జూలై 24: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశవర్కర్లకు నికర వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికు పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్,ఆశవర్కర్ల జిల్లా నాయకులు ప్రవీణ,లలితా,శిరీషా, భవానీ,నీలిమా,రేణుకా తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
Under the instructions of my client Sri. Syed Amir Ali, S/o. Late Syed Ibadath Ali R/o. Hyderabad, this Public notice is being issued in general are hereby informed that My client lost the original Registered Sale Deed No. 2256/2007, Regd., AGPA No. 3957/2009 & Regd., Release Deed No. 2852/2018, pertaining to Sri. V. S. Harischandra Prasad, & Sri. Syed Ibadath Ali, pertaining to (1)Flat No. 1A, on First Floor of "Ramaleela's Gajalakshmi Estates", admeasuring 775 Sft., together with proportionate undivided share of land 25 Sq. Yards, out of total land 250 Sq. Yards., in premises bearing Municipal No. 8-3-214/7/1, situated at Srinivas Nagar Colony (West), Hyderabad.& (2)All that the Unit No. 1-B, in First Floor of "Ramaleela's Gajalakshmi Estates", admeasuring 824 Sft., together with proportionate undivided share of land 25 Sq Yards or equivalent to 20.9 Sq.Mtrs., out of total land 250 Sq. Yards., in premises bearing MCH No. 8-3-214/7/1, situated at Srinivas Nagar Colony (West), Hyderabad.. Any person/ institution/ authority having custody of the above said original link Sale Deed, may have produce/give with relevant documents within 10 days hereof, the undersigned and my client request not to misuse/ transact with the above stated documents from any persons/ institution and etc. Hence, this Public Notice for lost of above stated documents.
S.ARUN SATHYA PRASAD, Advocate, # Room No. 6, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Centre, Secunderabad-03. Phone: 8008059359, 9494512513

క్రీడా పాఠశాలలో ధోబీ పనికి దరఖాస్తుల ఆహ్వానం

శామీర్‌పేట, జూలై 24: తూంకుంట లోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ధోబీ పని కోసం దరఖాస్తు చేసుకోవాలని స్కూల్ ఓఎస్‌డీ సుధాకర్‌రావు కోరారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు.ప్రభుత్వ క్రీడాపాఠశాల విద్యార్థుల బట్టలు ఉతకడానికి ఆసక్తి గల స్థానిక రజక సంఘాల సభ్యులు ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని పని దినాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6301547354, 9666007308కు సంప్రదించాలని కోరారు.

పేదలకు బాసటగా సీఎంఆర్ఎఫ్

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 24: సీఎం సహాయ నిధి పేదలకు బాసటగా నిలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాగారం అధ్యక్షులు శ్రీధర్ అన్నారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఎస్సీ నగర్ కాలనీకి చెందిన బిక్షపతికి రూ. 54 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం శ్రీధర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రామంతాపూర్,జూలై 24 : రామంతాపూర్ చిన్న చెరువులో బుధవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం నీళ్లలో తేలింది. సుమారు 60 సంవత్సరాల వయస్సు గల మహిళ ఎల్లో రంగులో మల్టీకలర్ చీరతో చెరువు నీళ్లలో తేలడంతో స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు మృతదేహం చెరువులోనుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించారు.మహిళ ఎవరు అన్న విషయాలు తెలియలేదు.పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

బోడుప్పల్, జూలై 24: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్‌లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డును బుధవారం మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్థానిక కార్పొరేటర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పల్ భగాయత్‌లో సమస్యలు పరిష్కరించాలి

రామంతాపూర్,జూలై 24: ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును కలిసి హెచ్ఎండీఏ లేవుట్ విషయమై వినతి పత్రం సమర్పించారు. లేవుట్ చేసే విషయంలో గతంలో 25 వందల గజాల విస్తీర్ణంలో అసోసియేషన్ కమ్యునిటీ హాల్ నిర్మిస్తామని, ఐదు ఎకరాల లో శ్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని 8 ఎకరాలలోపార్కు స్థలంలో ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్,క్లబ్ హౌజ్,ఓపెన్ జిమ్,రైతు బజార్ ఏర్పాటు చేస్తామన్న హామీ ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదని కమిషనర్‌కు గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. స్పందించిన కమిషనర్ త్వరలో అసోసియేషన్ తో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి,మేక శివారెడ్డి, నర్సింహారెడ్డి,హనుమంతారెడ్డి,రాజిరెడ్డి, అర్జున్‌రెడ్డి, వీరారెడ్డి, ధర్మారెడ్డి ,శ్రీనివాస్‌రావు,అంజిరెడ్డి,నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,నాగేశ్, కామహనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి టాపర్లకు నగదు పురస్కారాలు

శామీర్‌పేట, జూలై 24:10వ తరగతి పరీక్షల్లో 2024 టాపర్స్‌గా నిలిచిన తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలతో డాక్టర్ వినోద్ కుకునూర్, డాక్టర్ కవిత కుకునూర్ వారిని సత్కరించారు. ప్రథమ స్థానం రూ.20 వేలు, ద్వితీయ స్థానం రూ.10 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.5 వేలు, ప్రశంసాపత్రం, మెమోంటోతో సత్కరించారు.అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధనా సాధనాలతో సమర్థవంతంగా విద్యా బోధన

మేడ్చల్, జులై 24: విద్యా బోధనను సమర్థవంతంగా నిర్వహించడానికి బోధన సాధనాలు ఎంతగానో ఉపయోగపడుతాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత అన్నారు. కళాశాలలో వాద్వానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునిక బోధనా సాధనాలు, వాటి ఉపయోగాలపై అధ్యాపకులు మూడు రోజులుగా ఇస్తున్న శిక్షణ బుధవారం ముగిసింది. స్కిల్ డెవలప్‌మెంట్ ఛానల్ జాతీయ మేనేజర్ యోగేషన్ మోహన్ జోషి మాట్లాడుతూ నేర్చుకోవడం దీర్ఘకాలిక ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, ఎఫ్‌డీపీ కో ఆర్డినేటర్ సరిత, వాద్వాని ఫౌండేషన్ కో ఫౌండర్ ఆర్యషిఖా, పీఆర్‌వో రవిసుధాకర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లితో సహా పిల్లలు అదృశ్యం

అదృశ్యం తల్లిపిల్లలు

ఘటకేసర్,జూలై24: తల్లితో సహా ఇద్దరు పిల్లలు అదృశ్యమైన ఘటన ఘటకేసర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల కథనంప్రకార..కోనేటి మౌనిక(32) కు కొడుకు సాయి సాధ్విక్(14) కూతురు వేదశ్రీ(12) ఉన్నారు. వీరిద్దరు కొండాపూర్‌ని హాస్టల్‌లో ఉంటున్నారు. ఈనెల 21న తల్లి తన పిల్లలు ఉన్న హాస్టల్‌కు వచ్చి పిల్లలను తీసుకొని వెళ్లింది.ఆమెకు ఫోన్ చేసినా స్విచ్‌ఆఫ్ అని వస్తుంది. భర్త మహేశ్ వారి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేదు. మౌనిక తల్లి సుజాత ఘట్‌కేసర్ పోలీసుకు ఫిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మాంసం వ్యర్థాలు బయట వేస్తే కఠిన చర్యలు

జవహర్‌నగర్, జూలై 24:మాంసం వ్యర్థాలు శునకాలకు ఆవాసంగా మారి ప్రజలపై తిరగబడుతున్నాయని, వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు పడేస్తే జరిమానా విధిస్తామని మేయర్ శాంతి హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని చికెన్, మటన్‌షాపు వ్యాపారులతో బుధవారం మేయర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ మాంసపు వ్యర్థాలు చెత్త వాహనంలోనే వేయాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జవహర్‌నగర్‌ను పరిశుభ్రమైన నగరంలా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్, కార్పొరేటర్లు లలితాయాదవ్, గొడుగు వేణు, ఎప్సై రాము, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, చికెన్, మటన్‌షాపు వ్యాపారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నీటి కనెక్షన్‌దారుడిపై చర్యకు వినతి

మేడ్చల్, జూలై 24 : అనుమతి లేకుండా అక్రమంగా నల్లా నీటి కనెక్షన్ తీసుకున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉమానగర్‌కు చెందిన వెంకట్ రెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డికి బుధవారం ఫిర్యాదు చేశారు. తన ఇంటి సమీపంలో ఇంటి నిర్మాణం చేసిన శ్రీరామ్‌రెడ్డి అనే వ్యక్తి ఆన్‌లైన్ అనుమతి లేకుండానే నీటి కనెక్షన్‌ను తీసుకున్నాడని తెలిపారు. అతడు 3/4 కనెక్షన్లు రెండు తీసుకోవడం వల్ల మాకు నల్లా నీరు రావడంలేదని అన్నారు. గతంలోనే ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకోచ్చామన్నారు.. ఎలాంటి అనుమతి లేకుండా కనెక్షన్ ఇచ్చిన మున్సిపాలిటీ సిబ్బంది, పొందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మేడ్చల్, జులై 24: నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ అన్నారు. మేడ్చల్ ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, రాంగ్‌రూట్లో వెళ్లడం, మద్యం తాగి వాహనాలు నడపడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఏఈ స్నేహలత, డిపో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఇంటింటికి మొక్కలు పంపిణీ

పీర్జాదిగూడ, జూలై 24:వనమహోత్సవ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లో మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో పలు కాలనీలో మొక్కలు నాటారు. అనంతరం ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ఘట్‌కేసర్,జూలై24: జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ బుధవారం జరిగింది. ఘట్‌కేసర్ సీఐ సైదులు కథనం ప్రకారం.. ఎనబోయిన మధు(32) ఉద్యోగం లేక, అనారోగ్యానికి గురై బాధపడుతూ బుధవారం ఇంటి పక్కన ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రెడ్‌మార్క్ స్థలాల్లో ఆక్రమణలు కూల్చివేత

రెడ్‌మార్క్ స్థలంలో అక్రమ కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు

జవహర్‌నగర్, జూలై 24: ప్రజా అవసరాలకు కేటాయించిన రెడ్‌మార్క్ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని 'నమస్తే తెలంగాణ' పత్రికలో ఈనెల 23న కథనం ప్రచురిమైంది. ఈ మేరకు స్పందించిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు బుధవారం సర్వే నం. 606లోని మోహన్‌రావుకాలనీలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని అధికారులు కూల్చివేశారు. ప్రజా అవసరాలకు వినియోగమయ్యేలా రెడ్‌మార్క్ స్థలాలకు కాపాడుతున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులకు జవహర్‌నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీవో స్రవంతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, సిబ్బంది కాశీరాం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
నేటి నుంచి జేఈ నివారణ టీకాలు

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి

మేడ్చల్ కలెక్టరేట్, జులై 24 : సీజనల్ వ్యాధులపై అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ స్వామి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం మల్కాజిగిరి డివిజన్ సమీక్షా సమావేశం జరిగింది. ఎన్‌సీడీ, ఎన్‌టీఈపీ, ఎంహెచ్ఎన్, ఎన్సీవీబీడీసీ, టీ డయాగ్నోస్టిక్స్, హెచ్ఎంఐఎస్, ఐహెచ్ఐపీలతో సహా జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి సూచించారు. బ్రెయిన్ ఫీవర్ అనే పిలిచే జపనీస్ ఎన్సెఫాలిటిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. తలనొప్పి, జ్వరం, మతిమరుపు ఈ వ్యాధి లక్షణాలు అని తెలిపారు. ఇది ప్రధానంగా పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. జేఈ నివారణ టీకాల పంపిణీ ఈనెల 25 నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. 1 నుంచి 15 ఏండ్లలోపు పిల్లలకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్రంగా చేసుకొని, టీకాలు వేయనున్నట్టు చెప్పారు. అధికారులు, సిబ్బంది, ఆశకార్యకర్తలు తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సమన్వయం చేసుకొని, అర్హులైన పిల్లలకు జేఈ టీకాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో 1 నుంచ